SALTOC Project
Title: Āndhrasacitra vārapatrika
Imprint: Vijayawada: S. Nageswara Rao
OCLC: 6664526
Volume 76 [incorrectly printed as "75"], number 1 (Sep 3, 1982)
TOC Supplied by: University of Texas Libraries

# ఆంధ్ర సచిత్ర వారపత్రిక



**ఆంధ్రసచిత్రవారపత్రిక**

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
[1938 1972]
శుక్రవారం : 3-9-'82
దుందుభినామ సం. భాద్రపద శు. పూర్ణిమ
సంపుటము 75 సంచిక 1
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
ఆరు మాసాల చందా రు. 42-90
పోస్టులో ఏడాది చందా రు. 85-80
విడి ప్రతి వెల రు 1-50
ఆంధ్ర పత్రిక కార్యాలయము
గాంధీనగరం. విజయవాడ-520 003


## విషయానుక్రమణిక


ముఖచిత్రం :
నాట్య గణపతి
[చిత్రకారుడు : టి. వి. యస్. మూర్తి]

కథలు :

వినాయక వ్రత కథ ... 8
అద్దెకివ్వబడును ... 15
అమాయకుడు ... 20
టూ-యిన్-వన్ ... 29
తెల్లబోయిన తెలుగుపాండిత్యం 60
పునరపి చలనం ... 68

సీరియల్ నవలలు :

కాలం కరిచాక ... 24
ధర్మోరక్షతి రక్షితః ... 32
దాంపత్య సంగీతం ... 50

వ్యాసాలు, శీర్షికలు :
మనలోమాట—3, న్యూఢిల్లీ లేఖ—4, లోకం పోకడ — 5, గణేశ గాథలలోని అంతర్యం—6, వారఫలం—14, ధర్మ పథం—18, ...వినాయకుని గాథలు-22, ప్రశ్నావళి-28, డాక్టర్ సలహాలు—31, సినిమా — 40, వటి సుజాతకి వచ్చిన జోకులు—42, చిత్రవిచిత్రాలు—48, పాలక్కుని డైరీ—59, వంటలు—67, హైదరాబాద్‌నోట్‌బుక్-71, ఉత్తరాలు-73.


# మనలో మాట

వినాయకచవితి ఆంధ్రసచిత్ర వారపత్రిక పుట్టినరోజు! బొంబాయిలో మొదలయి, కొన్ని దశాబ్దాలపాటు మదరాసులో కొనసాగి ఇప్పుడు విజయవాడ నుంచి వెలువడుతున్న ఆంధ్రసచిత్ర వారపత్రిక డెబ్బయి అయిదవ సంవత్సరంలోకి ప్రవేశిస్తోంది. కాలానుగుణంగా ఆంధ్రపత్రికలో ఎన్నో మార్పులు వచ్చాయి. ఎన్ని మార్పులు వచ్చినా చదువరులకి సేవ చెయ్యటమే ఆంధ్ర సచిత్ర వారపత్రిక ధ్యేయం. కీ శే శ్రీకృష్ణ చనిపోయిన తరువాత న్యూఢిల్లీ నుంచి తగిన "లేఖ" ఒకటి ఏర్పాటు చెయ్యటానికి కొంతకాలం పట్టింది! ఈ వారం నుంచి "ఇండియా టుడే", "ఆర్గనయిసర్" మొదలయిన పత్రికలకి రాసి పేరు పొందిన డాక్టర్ జయ్ దుబాషి పంపే "న్యూఢిల్లీ లేఖ"ని వెయ్యటం మొదలు పెడుతున్నామని తెలుపటానికి సంతోషిస్తున్నాము.

* * * * *

"విద్యార్థిలోకం వ్యాసరచన పోటీ"కి చాలా వ్యాసాలే వచ్చాయి! అందుచేత అనుకున్నట్టుగా ఫలితాలని ప్రచురించలేక పోయాము! అనతికాలంలోనే ఈ పోటీ ఫలితాలు ప్రచురించ గలము.

* * * *

చిట్టూరెడ్డి సూర్యకుమారి, యలమంచిలి ఝాన్సీలక్ష్మి, కొడాలి సాంబశివరావు, కొండముది శ్రీరామచంద్రమూర్తి, యర్రగుంట్ల వరలక్ష్మీదేవి, డాక్టర్ కేశవరెడ్డి, కేయస్వీ, ప్రతాప రవిశంకర్, టి. శ్యామల, వక్కలంక పద్మావతి- వీరి నవలలు చదివే అవకాశం త్వరలోనే ఆంధ్రసచిత్ర వారపత్రిక పాఠకులకి కలుగ గలదు!

* * * * *

మామూలుగా వినాయక చవితి సంచికలో పాఠకులు ఎక్కువగా హాస్యాన్నే ఎదురుచూడటం పరిపాటి కాబట్టి ఈ సంచికలోని కార్టూన్‌లతోపాటు కథలు, శీర్షికలు కూడా ఆశించిన మేరకు హాస్యపుజల్లులు కురిపించగలవని అనుకుంటున్నాము.

* * * * *

మా పాఠకులకు, రచయిత(త్రు)లకు, ఏజంట్లకు, ప్రకటన కర్తలకు అందరికీ వినాయకచవితి సందర్భంగా మా శుభాకాంక్షలను అందజేస్తున్నాము.